
అశ్వారావుపేట టౌన్ : ఓటు వేసేందుకు బారులుతీరిన జనం


చుంచుపల్లి : ఓటు వేసినట్లు గుర్తు చూపుతున్న కుటుంబ సభ్యులు


కొత్తగూడెంలో ఓటు వేసేందుకు నిలబడిన ఓటర్లు


దుమ్ముగూడెం : ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు


కొత్తగూడెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి క్యూలో ఉన్న ఓటర్లు

# ఊరూరా ఓట్ల పండుగ

- బారులుతీరి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ప్రజలు
- ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ఓటేసిన దివ్యాంగులు, వృద్ధులు
- తమ నియోజకవర్గాల్లో ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు

జాతరకు వెళ్లినట్లుగా ఉదయం నుంచే జనం వరుసబెట్టి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరారు. దేశాలు, నగరాలు, పట్టణాలకు ఉద్యోగ, ఉపాధి, వ్యాపార, చదువుల నిమిత్తం వెళ్లిన వారు సైతం తమ తమ స్వగ్రామాలకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు గురువారం జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఓటర్లు తమకు కేటాయించిన బూత్‌ల వద్ద బారులుతీరి ఓట్లు వేశారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపులు, వీల్ చైర్ల సాయంతో ఓట్లు వేశారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులు వనమా వెంకటేశ్వరరావు, రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వరరావు, తెల్లం వెంకట్రావు, బానోతు హరిప్రియానాయక్ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

-నమస్తే నెట్‌వర్క్


కొత్తగూడెంలో ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల


ఓటర్ల జాబితాలోని సమస్యలను నివృత్తి చేస్తున్న సిబ్బంది


కొత్తగూడెం పోలింగ్ కేంద్రం ఆవరణలో వైద్య శిబిరం


వైద్య శిబిరంలో మందులు ఇస్తున్న వైద్య సిబ్బంది














కొత్తగూడెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి నిల్చున్న మహిళలు


వీల్ చైర్‌లో ఓటు వేయడానికి వస్తున్న వ్యక్తి


ఓటు వేయడానికి వ్యక్తి సాయంతో వస్తున్న వృద్ధుడు


కొత్తగూడెంలో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న సిబ్బంది


తొలి ఓటు వేసినట్లు గుర్తు చూపుతున్న యువతులు


కొత్తగూడెం : ఓటు వేయడానికి బారులు తీరిన మహిళా ఓటర్లు